
# యోగ జీవన తరంగిణి

April/May 2021 ISSUE 2 VOL 4

## Jagatjyoti Sri Sri Sri Swami Sivananda Paramahamsa 72
## Mahasamadhi Aaradhana 21 Jun 2021



**EVENTS - విశేషాలు**

### అఖండ

### ప్రాణాయామం

అఖండ

ప్రాణాయామం

భగవాన్

శ్రీ వేదవ్యాస

గురు పూర్ణిమ

వరకు.

యావత్ప్రపంచం

లోని

సిద్ధవిద్యార్థులందరూ

పాల్గొనాల్సిందిగా

కోరుచున్నాము.

శ్రీ గురూజీ



Sri Ramananda yogajnana Ashramam – Kamannavalasa www.antarmukhananda.org India ph: +91 94926 19215 USA +17135406310

# కదిలే ఆశలపాన్పు

లేనినాడు ప్రాపంచిక విజ్ఞానం లేదు

ఉన్ననాడు మరేదో లేదు

లేనినాడు కోరుకునే ఉద్యోగ వృత్తి లేదు

ఉన్ననాడు మరేదో లేదు

లేనినాడు వెలితిని పూరించే కోరుకునే వ్యక్తి , బంధుమిత్రాదులు లేరు

ఉన్ననాడు పూరించేవేన్నో

లేనినాడు సంపద, భోగాలు లేవు

ఉన్ననాడు అశాంతులెన్నో

ఎన్ని ఉన్న, నిరంతరం కదిలే ఆశలపాన్పు
నిన్ను అపరిపూర్ణముగా  చిత్రీకరిస్తున్నది

లేనిదానిని, ఉన్నదానిని గుర్తించే ఏకైక జీవన ఆయుధం మనస్సు

ఆ మనస్సు యొక్క కదలికకు కారణం ప్రాణం

అథోముఖ ప్రాణప్రయాణం  మనస్సుని బహిర్గతపరుస్తూ అనేకత్వాన్ని చూపును

ఊర్ధ్వముఖ ప్రాణప్రయాణం  మనస్సుని అంతర్ముఖపరుస్తూ ఏకత్వాన్ని చూపును

భిన్నత్వదృష్టి నుంచి ఏకత్వస్థితికి మార్గమే ప్రాణాయామా యోగసాధన తత్వం

ఏకత్వమైన మనస్సు తానే ఆత్మస్వరూపంగాను,

జీవజగత్తులు  తన ఆభాసగాను దర్శిస్తూ

తనకంటే అన్యమైనది మరి ఏదియు లేదనే

అద్వైతానుభూతిని పొందుచు జ్ఞానానంద ప్రకాశముతో స్వస్వరూపసాక్షాత్కారమగుచుండును

Ranganath – Netherlands

# యోగాగ్నితో రోగమ్ మాయం

అమ్మ ఆశీర్వాదబలం - గురువు అనుగ్రహబలం
పాటిస్తే ప్రతి నియమం - ఈ యోగమార్గం బహు సులభం
మన సాధన వైనం చూసి మూర్ఖులు చేసే పరిహాసం
ఎవ్వరినీ లెక్కించక సాగించు నిరంతర అభ్యాసం
విరమించు అభ్యాసానికి అంతరాయమిచ్చే విరామం
ప్రయత్నించని ప్రతి నిమిషం వృథా అయ్యే జీవన సమయం
సంకల్పబలంతో చేసుకో పరిస్థితులన్నీ అనుకూలం
సాధన అందించిన ఇంద్రియ నిగ్రహంతో మనసు స్థిరం
గమనించు ఊర్ధ్వ ముఖమైన ప్రాణవాయువు గమనం
క్రమ క్రమంగా కలిగే కమ్మని అనుభవాల సమ్మేళనం
ఊపిరి రాపిడిలో ఉద్భవించిన ఓ శబ్దం కర్ణశ్రావ్యం
ప్రతిధ్వనించెను ప్రపంచమంతా ఓ ప్రణవం
అరిషడ్వర్గాలను దహించివేసే ఓ అగ్నితత్వం
జనించిన యోగాగ్నిలో రోగం విలయం - పాపం దగ్ధం
అన్ని కర్మలు తొలగిన మనసు మహా నిశ్చలం
అంతట పొందెను అద్భుతమైన అంతులేని అంతర్సుఖానందం !

జై గురుదేవ !

- సింధు -

# లోక సమస్త యోగమో భవంతు...

ఓం సిద్ధయోగి డాక్టర్ శ్రీ అంతర్ముకునంద పరమహంసయ నమః

వైద్యో నారయణో హారిః అనే వేద మంత్రం సాక్షిగా ఎందరో సామాన్యులకు మీ వైద్య వృత్తి అనుభవంతో చేసిన చేస్తున్న సేవలు అమోగం...

శాస్త్ర ప్రమాణాలేన భగవత్ గీత, ఉపనిషత్తులు, శ్రుతి, పురాణాలు,వేమన యోగ భాష్యాలు ఎన్నో ఆధ్యాత్మిక గ్రంధాలు ఆకళింపు చేసుకుని యోగం – ధ్యానం – జ్ఞానం అనే గ్రంధం రచించి సమస్త మానవాళికి మీరిచ్చిన వరమ్...

సిద్ధ గురు పరంపర ద్వార సంక్రమించిన ఈ యోగ విద్యను మీ యొక్క తీవ్ర సాధన ద్వారా పరమ సత్యంను వున్నది వున్నట్లుగా లోకానికి తెలియచెప్పడం బహు కష్టం... దీనిని సులబ తరం చేసిన మీ కృషి శ్లఘనీయం...

ఎందరో మహానుభావులు లోక శ్రేయస్సు కోసం ఆధ్యాత్మిక సేవ చేసినను ప్రాణాయామము నిజమైన యోగం అని లోకానికి చాటిచెప్పే మీ బోధన పరమ సత్యం...

మీ శిష్యులంతా బహు జన్మల సంస్కారములు చేత పరమేశ్వరుని దయతో సత్ గురు రూపంలో అంతర్ముఖనందులుగ అవతరంచి జ్ఞాన బోధ చేస్తూ మా చేత యోగసాధన చేయిస్తూ మ అంతర్ముఖ ప్రయాణానికి చేస్తున్న ప్రయత్నం అమూల్యం...

వైద్య మరియు ఆధ్యాత్మిక సూత్రాలతో మీ శిష్యులు ను అంతర్ముఖ యోగసాధన ప్రేరేపించే మీ అనర్గల గళం నుండీ వెలువడే మాటలు అమృత వాక్యాలు...

అంతర్ముఖ నందుల అనుగ్రహ ఫలాలు లోకం అంతా ప్రసరింప చేయాలని కోరుతూ...

లోక సమస్త యోగమో భవంతు...

జై గురుదేవా... జై గురుదేవా...

మహంకాళి వేంకట నాగేంద్ర

# నిజ శివరాత్రి

శివరాత్రి పర్వము ఒక్క రోజే కాదు
చేయవోయి అనునిత్యము హాయిగా నీవు

సర్వ సృష్టిని ఎల్ల సృజించిన తండ్రికి
ఏమి ఇచ్చి చేసెదవు నీ పూజ ఇపుడు

పత్రం ,పుష్పం ,ఫలం ,తోయంబు
ఆతడు ఇచ్చినవే గాని అన్యంబుకాదే

నీదంటూ ,నీవనుచు ఇవ్వవలసినవేవో
నేరవలయును నీవు నీ శ్రీగురుని చేరి

యోగమ్ము నేర్చి, జ్ఞానంబు పొంది
అనుభవమ్ముల అమ్ముల పొడిని నింపి

నీలోని విషయ ఆసక్తులను(పాంచభౌతిక
ఇంద్రియాలను)
కలిగిన మనసు పత్రంబు గాను
ధర్మాధర్మములు సమస్తమును పుష్పాలుగా
చేసి మంత్రపుష్పం బు గాను

సుఖ దుఃఖములు అనెడి ఫలములను నీవు
ప్రీతితో అర్పించు ఫలంబు గాను
నీ సంసార సాగరం లోని నీ భావ .జలములతో
చేయవయ్య అభిషేకం ఆ తో యంబు తోనూ

ఇటువంటి చిత్రశుద్ధితో  చేసిన పూజలు
శుద్ధమే కాని మరి వేరొకటి కాదు
చిత్తశుద్ధిలేని శివపూజలేల?

ఈ  చిత్తశుద్ధి కై నీవు చేరుము శ్రీ గురువుల చెంత
యోగంబు జ్ఞానంబు మరియు అనుభవమ్ము పొంద

ఆ యోగాగ్ని, జ్ఞానాగ్ని తోడ వచ్చిన అనుభవ
సారమ్మును
అలుదుమయ్యా ఆ శివునికి ప్రియమైన భస్మమ్ము గాను
నీ లోని ఆ శివుని సాంగత్యము లోన
రమ్యముగా వసియించు శివోహమ్ అనుచు
రమ్యముగా వసియించు శివోహం అనుచు

Rukmini

# సాగిలపడి శరణువేడు

ఏకాక్షర బ్రహ్మతో
మమేకమైన వివేకం__

శ్రీ రామానంద పరమహంస
శిష్య పుణ్య ప్రకాశం__

భరతభూమి పులకరించు
ధీర పురుష రూపం__

అంతర్ముఖ గురు బ్రహ్మ
శ్రీ వేంకటేశు స్వరూపం__

దీపం నిలవాలంటే
వాయువునాపాలనీ
మనసును నిలపాలంటే
శ్వాసలనాపాలనీ
యోగక్రియను వివరించి
వివచించిన మునిరోత్కృష్టుడు !!

ప్రాణాయామ గుప్తవిద్య
ప్రాణ దాన బ్రహ్మవిద్య
ఆర్త జనావళికి నేర్పి
ఆత్మ గుట్టు మట్టు దెలిపి
కృత యుగాన్ని
కాంక్షించిన
దార్శనిక ముముక్షువు !!

కర్మయోగ భక్తియోగ
జ్ఞానయోగ రాజయోగ
సర్వవిద్య మర్మాలను
ఏకసూత్రమయం చేసి
అద్వైతాస్త్రం వదిలిన
జీవన్ముక్తేశ్వరుడు !!

ఆధ్యాత్మిక అతిరధులు
వైద్యశాస్త్ర మహారధులు
ఒకరేమిటి ఒకరనేమిటి
సకల శాస్త్ర కోవిదులు
సాగిలపడి శరణు వేడు
జ్ఞాన దాన గురువరేణ్యుడు !!


భరతదేశ వైశిష్ట్యం
భగవద్గీత ప్రాశస్త్యం
పర దేశాలకు తిరిగి
పలు ఖండాలకు తెలిపి
విశ్వ కేంద్రంలో నిలిపిన
ఈ ప్రపంచపు దొడ్డబిడ్డడు !!!

అంతర్ముఖ గురు బ్రహ్మ
శ్రీ వేంకటేశు స్వరూపం

రచన
---వింజమూరు విజయకుమార్



# పరమ పవిత్రం




Jayaramappa

# మనలో మాట

శ్రీ అంతర్ముఖానంద స్వామి వారి అనుగ్రహభాషణం శిష్యులకు, ముముక్షువులకు, ఆధ్యాత్మిక పిపాసులకు ఆద్యంతం ఆచరణీయం మరియు అనుసరణీయం . గురు పరంపరలో వారి గురువు గారైన బ్రహ్మర్షి సద్గురు శ్రీ శ్రీ శ్రీ రామానంద పరమహంస ల వారి ద్వారా పుణికి పుచ్చుకున్న ఈ బ్రహ్మవిద్యను సాధనా పటిమతో స్వానుభవంతో సమస్త గ్రంథ సారమును శాస్త్ర ప్రమాణ ఋజువులతో క్రోడీకరిస్తూ ఆశువుగా అమృత ధారలు ప్రవహించినట్లుగా సాగిన వారి ప్రవచనం న భూతో న భవిష్యత్. అటువంటి గురు పరంపర లో మనం అందరం అంతర్భాగం అవడం ఎంతో అదృష్టం..పూర్వ జన్మ సుకృతం అని చెప్పడం యే మాత్రం అతిశయోక్తి కాదు. అందుకే

శ్రీ శివానంద పాహిమాం ; శ్రీ రామానంద రక్షమాం; శ్రీ అంతర్ముఖానంద పాహిమాం.. పాహిమాం.

శ్రీ అంతర్ముఖానందాయ విద్మహే పరమహంసాయ ధీమహి; తన్నోసద్గురు ప్రచోదయాత్

Ravisastry Adhikarla

ఓం శ్రీ సద్గురు అంతర్ముఖానంద పరబ్రహ్మణే నమః

మూసుకున్న మాకళ్ళను తెరచి పరమాత్మను చూడమన్న ఒకే ఒక్క గురువు , మేము గర్వాంగా ఎక్కడైనా చెప్పుకోగల గురువు మాగురువు గురువుగారి పాద పద్మములకు శత కోట్ల నమస్కారములు 🌺🙏ఓం గురుభ్యో నమః

Lalitha devi and Srinivasa Raju

అమృతతుల్యమైన, అద్వితీయమైన, అమోఘమైన అంతరప్రాణాయామము ను, అతిసులువుగా, అతిమధురంగా, అతిసున్నితంగా మాకు అందించి, మమ్ములను అంతర్ముఖం చేసి, సాధన తో అచంచలమైన ఆత్మ జ్ఞానాన్ని, అద్భుతమైన ఆరోగ్యాన్ని, అంతులేని ఆనందాన్ని, అనిర్వచనీయమైన ప్రాణశక్తి ని, ఈశ్వరప్రాప్తిని పొందగలిగే మహాభాగ్యం , సువర్ణావకాశం ప్రసాదించిన సాటిలేని గురువర్యులు శ్రీ శ్రీ శ్రీ అంతర్ముఖానంద స్వామిజీ కి అనంతకోటి పాదాభివందనములు🙏- వైదేహి రమణ

గురుదేవా ఈ రోజు కి 40 రోజులు అయింది ఉపదేశం తీసుకొని

30/12/2020

1. Physical stamina increased alot
2. Mentally strong and clearity of mind improved
3. Knee pains reduced 70%
4. In ధ్యానం feeling very light means physical body detached

Thankyou for very thing, Dr K Yellamma Bai, Hyderabad🙏🙏🙏

Gurudeva SANATHANA YOGA VIDYA RAHASYALANU SASTRAPRAMANAM ga. Bodinchi. GURUVULAKE GURUVUGA MEE VISWARUPANNI EEROJU PRAPANCHANIKI CHUPERU. OM NAMO BHAGAVATE. ANTARMUKHANANDA PARAMAHAMSA LAVARU. OMNAMO SADGURU SRI SRI SRI RAMANADA PARAMAHAMSALA VARU.
Srimannarayana

Extraordinary discourse by Gurudev praising his Great Guru sri sri sri Ramananda swamiji and elobaration of upanishads as never before and never after !!! Kalyan Veerina

అత్యద్భుతం శ్రీ గురూజీ ....

ప్రతి వాక్యం కూడా ఎంతో లోతుగా మీ అనుభవం తో కలిపి నేటి ప్రపంచం లో చెప్తున్న అపమార్గాలలో కొట్టుకుపోకుండా కాపాడుకుంటూ వస్తున్నారు 🙏🙏🙏

మీరుగా అవతరించేరో లేక మీరే స్వామిజీ గా అవతరించేరో కాని ...ప్రస్తుత అభివృద్ధి చెందిన వైద్య రంగానికి మరుగున పడిన ఆయుర్వేద రంగాని అలోచింప చేసేలా ఒక 100 సంవత్సరములకి పరిశోధనాత్మక మైన పదాలు ....mental ఎనెర్జీ కఫం ....వివరించే మీరు మాకు గురువు గా దొరకటం మీ అనుగ్రహమే కదా మాకు .....

సదా సాష్టాంగ నమస్కారములు గురుజీ 🙏🙏💐🌸🌼

అన్ని స్థాయిలలోను వున్న సాధకులకు అడుగడుగునా కరెక్ట్ చేసుకుంటూ సరీయిన మార్గం లోకి నడిపిస్తున్నారు గురుజీ ....

మీ ప్రతి వీడియో లో వివరిస్తున్న ప్రతి పాయింట్ ఒక చెక్ పాయింట్ లా మమ్మల్ని నడిపిస్తున్నారు ....

నిధయే సర్వ విద్యానాం శ్రీ దక్షిణా మూర్తయే ......ఇది మీరే గురుజీ

రాము Australia

Namaskaram Guruji🙏🏻.

How can I express my gratitude to you for gracing us extremely rare yogam in a such a simplified manner🙏. God has shown you after 40 years of untiring spiritual journey. Experiencing increasing energy levels at body, mind & soul instantly & naturally from first breath of initiation......To the extent that I almost forgot natural process of breathing now....I am indebted to you lifelong Guruji🙏....I can only repay by preparing as many as possible for this yogam....Guruji, I feel all 780 crores people of the world deserve this yogam.
With infinite pranams 🙏💐

- Dr. Vydehi Ramana, proud disciple of Sadhguru SriAntarmukanandaji

ఓం శ్రీ గురుభ్యోన్నమః 🙏

ESIC medical College లో Deputy Nursing Superintendent గా పనిచేస్తున్నాను. January 14th సంక్రాంతి రోజు మీ దగ్గర ఉపదేశం తీసుకోవడం జరిగింది. మీ గురించి తెలుసుకోవడం మా పూర్వజన్మ సుకృతం గురూజీ🙏 దీనికి ముందు కొన్ని health సమస్యలు ఉండేవి chronic sinusitis (post Hysterectomy) Dental treatment తీసుకుంటే Xylocaine రియాక్షన్ అయి, face మొత్తం black అయిపోయింది, దాంతో చాలా feel (depression) అయ్యేదాన్ని దాదాపు ఒక సంవత్సరం అయింది, మా mother కి breast cancer, దానితో నాక్కూడా కొన్ని symptoms CT scan లో కనిపిచాయి, biopsy చేయాలన్నారు, దీంతో ఇంకా బాదలో మునిగి పోయాను. అనుకోకుండా మీ దగ్గర ఉపదేశము తీసుకున్నాము, నేనూ మా వారు(Vijaya Kumar).ఎప్పుడైతే ప్రాణాయామం start చేసామో, పెద్ద మార్పు నా face colour చాలా వరకు change అయ్యింది, అందరూ అడుగుతున్నారు, అసలు నువ్వు ఏం చేస్తున్నావు ఇంత change అయ్యింది అని, ఇంకో shocking news ఏమంటే నా CT scan లో cyst size తగ్గిపోయింది. Sinusitis కూడా control అయ్యింది. Office నుండి రాగానే చాలా అలసట గా ఉండేది,ఏ పనీ చెయ్యాలనిపించేది కాదు అలాంటిది ఉదయం ఎంత energetic గా ఉన్నానో సాయంత్రం కూడా అంతే energetic గా ఉంటున్నాను.

ఇంకా చెయ్యాలి, ఇంకా చెయ్యాలి అనిపిస్తోంది.రోజుకి 3గంటలు చేస్తున్నాను. Confidence చాలా పెరిగింది. Road మీద కాని, Hospital లో కాని ఎవరైనా నలతగా, జబ్బుగా ఉంటే, అయ్యో వీరు దీక్ష తీసుకుంటే బాగుండు అని అనిపిస్తోంది. ఇదంతా మీరు చూపించిన మార్గం గురూజీ🙏మీ ప్రతి video చూస్తున్నాము, మాకు ఇంత మంచి జ్ఞానమార్గము చూపి మరో జన్మ ను ప్రసాదించిన మీకు

సర్వదా ఋణపడి ఉంటాము. ధన్యవాదాలు తెలుపుతూ
వి. మంజులత హైదరాబాదు

ॐ श्री गुरुभ्यो नमः అరటి పండులో తొక్క పడవేస్తాం 🧘 మామిడిపండు లో టెంక పడవేస్తాం, ఈ ప్రసంగం పండిన జామపండులా ప్రక్కన పడవేసేందుకు ఏమీలేకుండగ అంతా అమృతమయమే అంతయు ఊర్ధ్వాంతర్ముఖమే...,🙏 జై పరమ గురు దేవ 🙏 R Nag

🕉ఓం శ్రీ గురుభ్యో నమః 🙏 ఆత్మ నమస్కారం గురుదేవా 🙏🕉 బ్రహ్మ సృష్టించిన మాత విద్యాదరి దేవి, కేసరి ముద్ర తో ఆకాశ మార్గం వైపు చేరి తాను జీవిత ములో ముక్తి పొందినది. 🕉ఓం శ్రీ మాత్రేనమః 🙏🕉

ఓం గురుదేవా అంతర్మధనమే సర్వయింద్రియాలకు మోక్షము కలుగుటకు జ్యోతి వెలిగి భక్తి సాకారమై ఆజ్ఞా చక్రమ్ స్థూలం నుండి తురము వద్ద అశరీరమ్ పొంది దర్శించిన కాశీ క్షేత్రమే నిజగురు తీర్థం.

బ్రహ్మ విద్య విశాలమైనపుడే ద్వయితము -అద్వైతము లయమై శాస్త్ర ప్రమాణమై మొదటి ఉచ్వాసపు శ్వాసతో నే ఆనందము కలిగి అన్ని కోశముల సారము తెలుసు కొని అంతర సమీరము(శ్రీ రామానంద బ్రహ్మర్షి వాడిన పదం సాధన తో Bhrahma రంధ్రం తెరచుకొని తేజస్సుఅంటే -Four are ఇన్స్పరబుల్ రీతిన ఆనందమానంద మాయే మన మనస్సు ఆనందమాయే -ఆత్మనందమాయే అంతా అంతరమధన మాయే అని మన గురువర్యులు ప్రభోదించారు. ఈరోజు శ్రీ కృష్ణ పరమాత్మ తో కలసి శ్రీ శివానదుల అపర వాల్మీకి & శ్రీ రామానంద పరమహంస గురువర్యులు ఏకమై సూక్ష్మ రూపములో అంతరముఖ గురూజీని ఆవరించినట్లు (అర్జునుని కి కృష్ణ పరమాత్మ గీతను భోధించినట్లు ) ఎంతో సుదీర్ఘమైనా సత్సంగ ప్రసంగం శ్రీ శ్రీ శ్రీ అంతర్ ముఖ ఆనంద గురుదేవులు సైన్సను ఆత్మజ్ఞాన కూర్పుతో జోడించి చక్కగా అర్థమయ్యేలా అందరికి ప్రభోద చేసారు.ఈరోజు పరంపర గురు సమ్మేళనమే ఇంత గొప్పగా దివ్యమైన జ్ఞానరీతిలో ఈబోధ మళ్లీ మళ్ళీ వినాలని అనిపిపించగా ::ఏమి చేతు గురుడా నేను ఎరుక కొంతా అయేను మరి కొంతా సమయముమూ లేకపాయే (24 గంటలు పూర్తి ఆయే ).... ఏమి చేతు గురూవా -ఏమి చేతు గురూవా 🕉జై గురుSదేవా 🙏🙏🙏🙏

U. Srinivas

Thank god am pure veg Jaii Guru deva, well and fact said Guruji garu. Omm...at least from now onwards I hope the world will change gradually to pure Vegetarian. Madhu K

ఆత్మ-ప్రణామాలు గురూజీ...., 🙏 "ప్రాణం" యొక్క ప్రాశ స్త్యానికి సంబంధించి అద్భుత ప్రవచనం., గురూజీ. సిద్ధ-అభ్యాసకులకు ఈ బోధ..,ఓ చక్కని సందేశం. "ప్రాణమే అగ్ని".,"ప్రాణమే శక్తి" "ప్రాణమే జ్ఞానం"., ప్రాణమే ప్రకాశం" "ప్రాణమే ఆనందం" అంటూ ప్రాణ-ప్రాముఖ్యతను తెలిపే ఈ భాగానికి ప్రణమిల్లుతూ...., ధన్యవాదాలు,గురూజీ. Durga Prasad

గురువుగారు చాలా బాగా చెప్పారు అసలా మాటల్లో చెప్పలేనంత చాలా బాగా చెప్పారు ఇంత వరకు ఏ గురువు గారు ఎంత చక్కగా అందరికీ అర్థం అయ్యేలా చెప్పారు మీకు ధన్యవాదాలు B.Venkatrao

Atmapranaamaalu Gurudeva. చాలా బాగ visadeekarinchaaru. BHGAVADGEETHA loni బ్రహ్మ రహస్యాన్ని Sheerasaagaramadanam chesi maaku అమృతం అందించారు.🙏🙏🙏🙏🙏🙏 నమోన్నమః ఏడుకొండలు మచిలీపట్నం.

Beautiful and excellent words Poojya Gurudeva. Ur efforts to educate us is so great. Than q very much for ever Poojya Gurudeva.🙏🙏🙏🙏🙏 P. Venkaiah

Ohm gurubhyonamaha I am practicing yoga and Pranayamam since last 20 years which are helping me to physical health and mental health . However with gods grace my soul is connected with right guruji after long time. Till I get Guropadesam from pujya guruji sri antarmukanandha swamy ji, i believed that what i learned is right. With my past experience , i can say definitely , this is ultimate and right pranayamam. I hope everyone should know this technique for all round development.

B. Srinivasarao

Slider ఆధ్యాత్మికం

# యుగపురుషుడు...స్వామి రామానంద పరమహంస

by Satyam NEWS March 9, 2021 0 340

SHARE 0



యుగపురుషుడు బ్రహ్మర్షి స్వామి శ్రీ రామానంద పరమహంస అని స్వామి శ్రీ రామానంద యోగజ్ఞాన ఆశ్రమ పీఠాధిపతి శ్రీ గురూజీ అన్నారు. మహా సమాధి ఆరాధన సందర్భంగా ఆశ్రమంలో జరిగిన ఉపన్యాసం లో శ్రీ గురూజీ మాట్లాడారు.

అన్ని రోగులకు కఫమే కారణమని...ప్రాణం పైకి వెళ్లక పోవడం వల్లనే జబ్బులకు కారణమన్నారు. మనలో ఉన్న ప్రాణాన్ని పైకి తీసుకెళ్లడమే ప్రాణాయామమని దాన్నే యోగమని అన్నారు. తల్లి గర్భంలో తొలుత ఆ ప్రాణం స్పందిస్తుందని..బయట కొస్తేనే జీవుడి అవతారిస్తాడని శ్రీ గురూజీ అన్నారు.

తల్లి గర్భంలో నవ మసాలు ఆ ప్రాణం ఉంటుందని బయట పడిన తర్వాత. నిశ్వాసగా మారుతుందని పంచ భూతాలుగ మారి కఫంగా మారి ఆ దాన్ని పోవాలంచే రాపిడి చేయాలని దాన్నే యోగమని దాన్ని పరమాత్ముల ద్వారా పొందాల్సి ఉంటుందన్నారు.


## ఆశ్రమం లో స్వామీజీ మహా సమాధి ఆరాధన...!

స్వామి శ్రీ రామానంద యోగ జ్ఞాన ఆశ్రమంలో స్వామి రామానంద పరమహంసల వారి 29వ మహాసమాధి ఆరాధన కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. ఆశ్రమ పీఠాధిపతి, రిటైర్ డీఎంఅండ్ హెచ్ ఓ డా.వీ.వెంకటేశ్వరరావు శ్రీ గురూజీ ఈ స్వామీజీ సమాధి ఆరాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీగురూజీ ధర్మపత్ని పార్వతి అమ్మ తో పాటు ఆశ్రమ శిష్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.










































# Photo Pages





















బ్రహ్మర్షి సద్గురు శ్రీశ్రీశ్రీ స్వామి రామానంద పరమహంస
HIS HOLINESS SRI SWAMY RAMANANDA PARAMAHAMSA
అవతరణ
INCARNATION
మహాసమాధి
MAHASAMADHI
9-3-1993



